ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 21-10.2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలుజ

1. మావోయిస్టులు హింసను విడనాడి ప్రజా జీవితంలోకి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
2. నిన్న నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ హత్యకు దారితీసిన పరిస్థితులపై వివరణాత్మక నివేదికను సమర్పించాలని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డిని ఆదేశించింది.
3. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.
4. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఈ రోజు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయి.

-------------------------

**CM-MAOISTS**

మావోయిస్టులు హింసను విడనాడి ప్రజా జీవితంలోకి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈరోజు గోషామహల్‌లో జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి... తెలంగాణలో ఒకప్పుడు మావోయిస్టు కార్యకలాపాలు విస్తృతంగా ఉండేవని, కానీ పోలీసు శాఖ నిరంతర కృషి కారణంగా ఇప్పుడు శాంతి నెలకొందని అన్నారు. అనేక మంది కీలక మావోయిస్టు నాయకులు లొంగిపోయారని, ఇతరులు కూడా దీనిని అనుసరించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశానికే ఆదర్శంగా నిలిచే తెలంగాణ పోలీసు శాఖ నిస్వార్థ సేవ, త్యాగాలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు విధి నిర్వహణలో

ప్రాణాలు అర్పించారని, వారిలో ఆరుగురు తెలంగాణకు చెందిన వారు ఉన్నారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లో నేరస్థుడి చేతిలో హత్యకు గురైన కానిస్టేబుల్ ప్రమోద్‌కు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పదవీ విరమణ వయస్సు వరకు జీతం, కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది.

**MSL**

--------------------

**TGHRC**

నిన్న నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కరుడుగట్టిన నేరస్థుడు షేక్ రియాజ్ మృతికి దారితీసిన పరిస్థితులపై వివరణాత్మక నివేదికను సమర్పించాలని - తెలంగాణ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డిని ఆదేశించింది. ఎన్‌కౌంటర్ మరణాలపై సుప్రీంకోర్టు, NHRC మార్గదర్శకాలకు అనుగుణంగా, FIR పోస్ట్ మార్టం నివేదిక కాపీలతో సహా, ఏదైనా మెజిస్టీరియల్ లేదా జ్యుడీషియల్ విచారణ స్థితిని నవంబర్ 24 లోగా సమర్పించాలని కూడా కోరింది. రియాజ్ ఎన్‌కౌంటర్ మరణంపై ఆన్‌లైన్ స్థానిక వార్తాపత్రికలో ప్రచురించబడిన వార్తల ఆధారంగా, కమిషన్ ఈ కేసును సుమోటోగా విచారణకు స్వీకరించి, ఈ ఆదేశాలను జారీ చేసింది.

**PN**

----------------------

**పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను  ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని రాష్ట్రంలో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇళ్లు నిర్మించుకోవడానికి పేదలు ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం

డబ్బులు విడుదల చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు.

**PTC - KMM**

--------------------

**NOMINATION**

జుబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో పోటీ చేయడానికి బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి ఈ రోజు నామినేషన్ దాఖలు చేశారు. ఉప ఎన్నికకు నామినేషన్లు దాఖలు చేయడానికి ఈ రోజు చివరి తేదీ కావడంతో  షేక్‌పేటలోని MRO కార్యాలయంలో ఆయన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, BRS నుంచి మాగంటి సునీత ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేశారు.  కేంద్ర ఎన్నికల సంఘం రేపు నామినేషన్లను పరిశీలిస్తుంది, నామినేషన్ల ఉపసంహరణకు ఈ శుక్రవారం చివరి తేదీ.

**MIDDAY**

----------------------

**OWAISI**

కాగా నవంబర్ 11న జరగనున్న జుబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు తమ పార్టీ మద్దతు ఇస్తుందని AIMIM అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ... ఈ ఉప ఎన్నిక ఫలితం - ప్రస్తుత ప్రభుత్వంపై ఎలాటి ప్రభావం చూపదు కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తమ పార్టీ నిర్ణయించిందని ఒవైసీ చెప్పారు.

**PN**

-------------------

**మెగా జాబ్ మేళా...**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ స్కూల్ లో ఈనెల 25వ తేదీన నిర్వహించే మెగాజాబ్ మేళాకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం లోని డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్చేంజ్, సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో దాదాపు 150కి పైగా కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని, నిరుద్యోగులకు సాఫ్ట్ వేర్, ఇతర ఉద్యోగాలు కల్పించబోతున్నాయని అన్నారు.

**బైట్ ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పీటీసీ నల్లగొండ**

-------------------

**Mulugu Dist**

నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు సభ్యులు ఈ రోజు ములుగు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ శబరీష్ ఎదుట లొంగిపోయారు.లొంగిపోయిన వారిలో ఒకరు మిలీషియా సభ్యుడు,ముగ్గురు పార్టీ సభ్యులు ఉన్నారు.వీరికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున ఎస్పీ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ శబరీష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, పోలీసులు చేపడుతున్న పోరుకన్నా ఊరు మిన్న,మన ఊరికి తిరిగి రండి అనే అవగాహన కార్యక్రమానికి ఆకర్షితులై, హింసను వీడి జనజీవన స్రవంతిలో కలవాలని లొంగిపోతున్నారని తెలిపారు.

**PTC**

-------------------------

**జనగామ**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 50 శాతం సబ్సిడీ విత్తనాలు అందుకున్న రైతులు అధిక దిగుబడులను సాధించాలని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమంలో భాగంగా జాతీయ ఆహార

భద్రత, పోషణ మిషన్ వరి, జాతీయ వంటనూనెల మిషన్ - వేరుశెనగ పథకాల కింద రైతులకు రైతు నేస్తం కార్యక్రమంలో సబ్సిడీ విత్తనాలను అందజేశారు. ఈ సదంర్భంగా మాట్లాడుతూ యశస్విని రెడ్డి... ఈ పథకాల ద్వారా రైతులు అధిక దిగుబడి సాధించడమే కాకుండా, ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు.

**పిటిసి జనగామ**

-------------------------

## ADLURI

మంత్రివర్గ కార్యకలాపాలకు సంబంధించి BRS నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవల చేసిన వ్యాఖ్యల ను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ్ కుమార్ ఖండించారు. ఈ రోజు నాంపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మంత్రి.... హరీష్ రావు చేసిన ఆరోపణలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గ వ్యవహారాల గురించి పుకార్లు, తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయడం నేరమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్గం రెండు గ్రూపులుగా విడిపోయి పోరాడుకుంటున్నాయని దీంతో ఆ పార్టీలో గందరగోళం నెలకొందని, ప్రస్తుత మంత్రివర్గం దోపిడీదారుల ముఠాగా మారిందని హరీష్ రావు ఇటీవల ఆరోపించారు.

**PN**

--------------------

## జీ.ఎస్.టి 2.O

కేంద్ర ప్రభుత్వం జీ.ఎస్.టి 2.O అమలు చేయడం ద్వారా తమ వైద్యానికి అయ్యే ఖర్చు తగ్గిందని రాజేందర్ కుమార్ అన్నారు. ఆదా అయిన డబ్బులను పౌష్టిక ఆహారంను తీకునేందుకు వీలుపడుతుందని ఆకాశవాణికి తెలిపారు.

**బైట్ రాజేందర్ కుమార్**

**పీటీసీ - వనపర్తి**

-----------------------------

## WEATHER

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం - తీవ్ర వాయుగుండంగా మారిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రబావంతో ఈ రోజు, రేపు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. కొన్ని జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

**PN**

--------------------------

## ADD WEATHER

ఎల్లుండి ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.  గత 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా ఒకటి లేదా రెండు చోట్ల వర్షాలు కురిసాయని వాతావరణ శాఖ తెలిపింది.

**PN**

----------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం మూలంగా, పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్ బైక్ షో రూం డీలర్ చింతకుంట శ్రీనివాస్ చెప్పారు.. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ....

**బైట్ చింతకుంట శ్రీనివాస్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

---------------------------



**ADLURI:** State Tribal Minister Adluri Laxman criticised BRS leader and former minister Harish Rao over his recent remarks concerning cabinet proceedings. Speaking to the media at Party Headquarters in Gandhi Bhavan at Nampally today, Laxman questioned the credibility of Harish Rao's allegations and demanded an unconditional apology for his statements. The minister stated spreading rumours and making misleading statements about cabinet affairs amounts to crime. Laxman also criticised the BRS leadership, accusing them of making inappropriate comments on cabinet decisions. It may be recalled that Harish Rao alleged that there was utter chaos in the State Cabinet as it is divided into two camps going at one another. He alleged present cabinet appear to have become a "group of dacoits intent on looting.PN 11

**WEATHER:** A low-pressure area that formed over the South Andaman Sea and adjoining Southeast Bay of Bengal has intensified into a deep depression according to Hyderabad Meteorological Centre. According to MET centre, light to moderate rains are likely to occur at isolated places across several districts of Telangana today and tomorrow. Most districts are expected to experience light to moderate rainfall during this period. Heavy rains are also likely at isolated places in a few

districts, while thunderstorms accompanied by gusty winds are expected in some parts of the State over next three days, the MET office said. PN 8

**CM-MAOISTS:** Chief Minister Revanth Reddy has appealed to Maoists to abandon violence and join mainstream of public life. Speaking as the chief guest at Police Commemoration Day programme held at Goshamahal today, the Chief Minister said Maoist activities were once widespread in Telangana, but peace has now prevailed due to relentless efforts of police department. He noted that several key Maoist leaders surrendered and called upon others to follow the suit and become partners in the nation's development. He lauded selfless service and sacrifices of the Telangana police force which stands as a role model for the country. He recalled this year, 191 police personnel across the country, including six from Telangana, laid down their lives in the line of duty. He announced an ex-gratia of 1 crore rupees to constable Pramod who was killed by a criminal in Nizambad. The deceased constable family will get his salary till retirement age, grant a government job to a family member and allocation of 300 square yards of housing land. MSL 13



**OWAISI:** AIMIM president and MP Asaduddin Owaisi today said his party will support Congress candidate Naveen Yadav in Jubilee Hills Assembly bypoll scheduled for November 11. Speaking to reporters in Hyderabad, Owaisi said the party decided to back Congress candidate as the outcome would not make or break the incumbent government. He said is young and can bring development to Jubilee Hills constituency. PN 6

**NOMINATION:** BJP candidate Lankala Deepak Reddy filed nomination papers for contesting by-election to Jubilee Hills Assembly constituency. He filed the nomination papers at MRO office in Shaikpet today, the last date of filing the nominations for the bypoll. Naveen Yadav from Congress and Maganti Sunitha from BRS already filed nominations. The Election Commission of India (ECI) will

scrutinize the nominations on October 22, while the last date for withdrawal of nominations is this Friday. MIDDAY 7

**TGHRC:** Telangana Human Rights Commission (TGHRC) today directed Telangana Director-General of Police Shivadhar Reddy to submit a detailed factual report on the circumstances leading to encounter which killed a alleged notorious criminal Sheikh Riaz in Nizamabad district yesterday. It also sought the status of any magisterial or judicial inquiry and compliance with the Supreme Court and NHRC guidelines on encounter deaths, along with copies of the FIR and post-mortem report, by November 24. The Commission issued these directions while taking suo-motu cognizance based on a report published in an online vernacular newspaper on the encounter death of Riaz. PN 9

**HARISH:** Bharat Rashtra Samithi (BRS) MLA T Harish Rao accused the Telangana government of neglecting Basti Dawakhanas in the State. He visited the Basti Dawakhana in Serilingampally and interacted with medical staff and patients there. Some of the staff members complained they haven't received salaries. He said the Congress government is only interested in collecting revenue from wine shops. He complained there is a shortage of medicines in the Basti Dawakhanas and the government did not review even once on the functioning of Basti Dawakhanas. PN 7



**GST:** A resident of Wanaparthy district Rajendra Kumar said the GST 2.0 reforms came as a great relief to people, especially those having medical issues. He said bringing down the prices of medicines is a great relief particularly to weaker sections as the saved money can be used to buy nutritious food**. (BYTE - Kumar)**

**<u>EYE:</u>** The government-run Sarojini Devi Eye Hospital in Hyderabad has treated 54 patients with eye injuries caused by firecrackers. Hospital Superintendent Modini Pandharpurkar said nearly 80% of all cases were linked to specific firecrackers, which continue to cause the most serious ocular injuries during the festival. She said in the last three days a total of 54 people coming to the hospital with eye injuries. Out of these, 23 cases are of a serious nature where vision has been affected. Meanwhile, the Telangana State Disaster Response and Fire Services Department received 44 fire calls across the State on Deepavali day, including 18 within the limits of the Greater Hyderabad Municipal Corporation (GHMC). Officials from the Fire Control Room said a total, 38 were categorised as small fires, three as medium, and one as serious, an official from the fire control room confirmed. DESK 12

**<u>DAY</u>:** Defence Minister Rajnath Singh has said that balancing the external and internal security of the nation is more crucial than ever, as the nation is advancing towards the goal of Viksit Bharat by 2047. Addressing the Police Commemoration Day event in New Delhi, Rajnat Singh said, the military and police function on different platforms, but their mission is the same, to protect the nation. He described the armed forces and police forces as pillars of national security. On the present-day challenges, Singh said new types of crime, terrorism and ideological wars are emerging within the society. The Minister commended the police for carrying out its official responsibility of preventing crime, while fulfilling its moral duty of maintaining trust in society. **(Byte - Rajnath Singh) NSD 10**

**<u>ADD WEATHER:</u>** Heavy rainfall is likely to occur at isolated places in Khammam, Nalgonda, Suryapet, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet and Jogulamba Gadwal districts of Telangana on Thursday. Rain

occurred at one or two places over the state during the last 24 hours, the report added. PN 4



**EXCISE:** State prohibition and excise minister Jupally Krishna Rao today said the regulations on liquor shops apply to the whole State and not to one constituency. The minister was responding to Munugode MLA Komatireddy Rajgopal Reddy's "mandate" that liquor shops in Munugode should function only between 4 and 9 pm. DESK 5

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy appeals to Maoists to abandon violence and join mainstream of public life.
2. Telangana Human Rights Commission (TGHRC) directs Telangana Director-General of Police to submit a detailed factual report on the circumstances leading to encounter killing alleged notorious criminal Sheikh Riaz in Nizamabad district yesterday.
3. Bharat Rashtra Samithi (BRS) MLA Harish Rao accuses the Telangana government of neglecting Basti Dawakhanas in the State.
4. Due to low-pressure area over South Andaman Sea and adjoining Southeast Bay of Bengal, light to moderate rains are likely to occur at isolated places across several districts of Telangana today and tomorrow.

**ORDER**

CM MAOISTS – DAY – TGHRC – HARISH – NOMINATION – OWAISI -

**BREAK**

ADLURI – EXCISE - EYE – GST – WEATHER – ADD WEATHER – OTHER ITEMS IF ANY….